పట్టణాన్ని సుందరీకరిస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు 7, 11, 14, 15, 21, 32వ వార్డుల పరిధిలో సుమారు రూ.3.20కోట్ల విలువ జేసే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర పనులు చేపడుతున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌గా మారుతున్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎక్కువ నిధులు తీసుకొస్తామని అన్నారు. అలాగే పురాతన ఆలయాలను సైతం అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా చైర్మన్ కె.లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, కౌన్సిలర్లు కట్టా రవికిషన్‌రెడ్డి, ఎస్.శ్రీనివాసులు, ఎ.అంజయ్య, మునీరుద్దీన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, కాంగ్రెస్ నాయకులు గట్టు వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఖాజాపాషా, ఆనంద్, రఘురామిరెడ్డి, దాసరి శ్యాములు, ఏర్పుల నాగరాజు, శంకర్, చిన్నా, రమేష్, సందీప్, ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్, డీఈఈ నర్సింహ, ఏఈ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో టీఎస్ జీహెచ్ఎంఏ కొత్త క్యాలెండర్లను, సింహగిరిలోని లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పది' విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



మౌంటెడ్ ల్యాడర్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్ తదితరులు

వాహనాల పరిశీలన

పట్టణంలో స్వచ్ఛత, విద్యుత్ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన వాహనాలను మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. రూ.37.69 లక్షల విలువజేసే విద్యుత్ దీపాలను సరిచేసే మౌంటెడ్ ల్యాడర్, మురుగు కాల్వల్లో జామ్ అయిన వ్యర్థాలను తొలగించే రూ.35.63లక్షల విలువజేసేది జట్టింగ్ మిషన్ ఉన్నాయి. ఎంఈ యు.బస్వరాజ్, డీఈఈ నర్సింహ, కౌన్సిలర్ మునీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు చిన్నా ఖాజాపాషా, మోసిన్ పరిశీలించారు.

రూ.12వేలు ఇచ్చి..

మహబూబ్‌నగర్ రూరల్: ఈనెల 26వ తేదీన ప్రతి ఎకరాకు రూ.12వేలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం మాట నిలుపుకోబోతోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మన్యంకొండ దేవస్థానం దగ్గర వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల పక్షాన వారి హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్నారు. వ్యవసాయ కూలీల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అని కొనియాడారు. వ్యవసాయంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, వాటిలో కూలీల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, ఉపాధ్యక్షుడు హన్మంతు, నాయకులు ఖాదర్ పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ కోసమే పాదయాత్ర

భూత్పూర్: హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాదయాత్ర చేపట్టినట్లు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆర్.ఎస్.ఎస్ ప్రచారక్ శివనారాయణ సింగ్ అన్నారు. శనివారం రాత్రి భూత్పూర్‌లో శివస్వాములు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లా నుంచి పాదయాత్ర ప్రారంభించి కన్యకుమారికి వెళ్లి తిరుగు ప్రయాణంలో భూత్పూర్ వచ్చారు. రాత్రి భూత్పూర్‌లో బసచేసిన అనంతరం ఉదయం జడ్చర్ల వెళ్తున్నట్లు శివనారాయణ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, శ్రీశైలం, శివస్వాములు ఉన్నారు.



భూత్పూర్‌లో శివనారాయణసింగ్‌కు స్వాగతం పలికిన శివస్వాములు

డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, చిన్నచింతకుంటలో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖత చూపినట్లు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం హైదరాబాద్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. ఈసమావేశంలో దేవరకద్ర, చిన్నచింతకుంటకు డయాలసిస్ సెంటర్లను ఏర్పాటుచేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే చిన్నచింతకుంట ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను కమ్యూనిటీ సెంటర్‌గా మార్చాలని విన్నవించామని అన్నారు. కౌకుంట్ల మండలం అప్పంపల్లి, భూత్పూర్ మండలం హస్నాపూర్, మదిగట్ల, తాటికొండ, కొత్తూర్ గ్రామాలకు హెల్త్ సబ్‌సెంటర్‌ను ఏర్పాటుచేయాలని మంత్రి దృష్టి తీసుకెళ్లామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

మామిడి తోటల్లో చీడపీడలు నివారించాలి

- ఉద్యానవనశాఖ జిల్లా అధికారి వేణుగోపాల్

రాజాపూర్: మామిడి తోటల్లో చీడపీడల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి వేణుగోపాల్ అన్నారు. శనివారం రాజాపూర్, రంగారెడ్డిగూడ గ్రామాల్లోని మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ మామిడి తోటల్లో పైడరీమిల్డ్యూ ప్రమాదం ఉండే అవకాశముందని, దాని నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈయేడు మామిడి పూత సరైన సమయానికి వచ్చిందని, ఈ సమయంలో నీటిపారుదల ప్రారంభించి మట్టిలోని తేమ, మట్టి రకం ఆధారంగా ప్రతి 15రోజులకు ఒకసారి కొనసాగించాలన్నారు. డ్రిప్ ఉన్నవారు కాతకాసే మామిడి తోటలకు పలుచగా నీటితడి పెట్టాలని సూచించారు. ప్రతి మామిడి చెట్టుకు నాలుగు నుంచి ఐదు డ్రిప్పర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పైడర్‌మిల్డ్యూ నివారణకు వెట్టబుల్ 3గ్రాములు ఒక లీటర్‌నీటికి లేక హెక్సాకొనజోల్ 1మిల్లీలీటర్ ఒకలీటర్ నీటికి జల్లుగా పిచికారి చేసుకోవాలని అన్నారు. ఏడాది వయస్సు పైబడిన మామిడి మొక్కలను ఎప్పటికప్పుడు దాని మొదలు బలంగా తయారయ్యేందుకు కటింగ్ చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ హార్టికల్చర్ అధికారి మహేందర్, కప్పెరి సుజాత, వెంకటేశ్వర్లు, మల్లయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



మామిడి తోట రైతులకు సూచనలిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్

పరిహారమివ్వకుండా పనులు చేపట్టొద్దు

- జాతీయ రహదారి పనులను అడ్డుకున్న బాధితులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తమకు పరిహారమివ్వకుండా జాతీయ రహదారి పనులను చేపట్టడం సరికాదని బాధితులు బాలరాజు, రవికుమార్ వాపోయారు. క్రిష్టియన్‌పల్లిలో జరుగుతన్న భూత్పూర్–చించోలి జాతీయ రహదారి రోడ్డు పనులను శనివారం వారు అడ్డుకున్నారు. జిల్లా కేంద్రంలోని నిర్మించిన బై పాస్ రోడ్డులో ప్లాట్లు, ఇళ్లు కోల్పోయినట్లు తెలిపారు. పరిహారం కోసం తహసీల్దార్, జాతీయ రహదారి అధికారులను, కలెక్టర్‌ను కలిసినా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. పరిహారం ఇచ్చి రోడ్డు పనులు చేయాలని, లేనిపక్షంలో పనులు జరగనీయమని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగరాజు, మహమ్మద్, గోవింద్ పాల్గొన్నారు.



జాతీయరహదారి పనులను అడ్డుకుంటున్న బాధితులు

బాదేపల్లికి పోటెత్తిన వేరుశనగ

జడ్చర్ల/దేవరకద్ర: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం వేరుశనగ దిగుబడులు పోటెత్తాయి. వివిధ ప్రాంతాల నుంచి 5,071 క్వింటాళ్ల వేరుశనగ విక్రయానికి వచ్చింది. వేరుశనగకు క్వింటాల్ గరిష్టంగా రూ.6,629, కనిష్టంగా రూ.3,351 ధరలు లభించాయి. అలాగే కందులకు క్వింటాలు గరిష్టంగా రూ.7,229, కనిష్టంగా రూ.6,009, ఉలువలు రూ.4229, పెబ్బర్లు గరిష్టంగా రూ.5,869, కనిష్టంగా రూ.5,539, ధాన్యం ఆర్ఎన్ఆర్ గరిష్టంగా రూ.2,609, కనిష్టంగా రూ.2,312, జొన్నలు రూ.4,685, పత్తి గరిష్టంగా రూ.7,009, కనిష్టంగా రూ.5,500 చొప్పున ధరలు వచ్చాయి.



బాదేపల్లి మార్కెట్ యార్డులో వేరుశనగ కుప్పలు

కందులు క్వింటాల్ రూ.7,152

దేవరకద్ర మార్కెట్ యార్డులో శనివారం జరిగిన టెండర్లలో కందుల ధర క్వింటాల్‌కు గరిష్టంగా రూ.7,152, కనిష్టంగా రూ.6,959గా నమోదయ్యాయి. ఆర్ఎన్ఆర్ ధాన్యం గరిష్టంగా రూ.2,649 ఒకే ధర వచ్చింది. సీజన్ తగ్గడంతో మార్కెట్‌కు 200 బస్తాల కందులు అమ్మకానికి వచ్చాయి.

హైవేపై డబుల్ డెక్కర్ బస్సు

అప్పట్లో హైదరాబాద్ నగరంలో డబుల్ డెక్కర్ ఆర్టీసీ బస్సులు తిరిగేవి. కొన్నాళ్లకు అవి కనిపించకుండా పోయాయి. శనివారం రాజాపూర్ శివారులోని జాతీయ రహదారి(హైవే)పై డబుల్ డెక్కర్ బస్సు కనిపించింది. ముంబై నుంచి చెన్నై వెళ్తున్న ఈ బస్సును డ్రైవర్ జాతీయ రహదారిపై ఓ హోటళ్ల వద్ద ఆపి చార్జింగ్ పెట్టాడు. అటుగా వెళ్తున్న ప్రజలు దీన్ని అలాగే చూస్తుండిపోయారు. దీనిలో 66 మంది ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా ముందు వెనుక రెండువైపులా మెట్లు అమర్చబడి ఉన్నాయి. - రాజాపూర్



క్లుప్తంగా

ఘనంగా మహా పడిపూజ



చిన్నచింతకుంట: మండలంలోని పెద్దవడ్డెమాన్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుర్వ వెంకటేష్ నివాసంలో శనివారం శివ మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 12 మెట్లను పూలు, పండ్లతో సుందరంగా అలంకరిచారు. శివలింగానికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈపూజకు వివిధ గ్రామాలనుంచి శివ భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. శివ నామ స్మరణతో గ్రామం మార్మోగింది. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

వాహనాలను వేగంగా నడపడం ప్రమాదకరం



నవాబుపేట: వాహనాలను వేగంగా నడపడం ప్రమాదకరమని హెడ్‌కానిస్టేబుల్ సురేష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు చాలా విలువైనవి, రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది యాదగిరి, గులాం, అంజనేయులు, యాదయ్య తదితరులున్నారు.

ముగిసిన ముషకల్‌కుషా ఉర్సు



భూత్పూర్: మండలంలోని కొత్త మొల్గరలో శ్రీహజరత్ మౌవులా అల్లి ముషకల్‌కుషా ఉర్సు శనివారం ముగిసింది. శుక్రవారం రాత్రి కొత్త మొల్గర నుంచి ముర్తయ్యగుట్టపైకి గంధంను ఊరేగింపుగా తీసుకెళ్లారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామస్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఉర్సులో భాగంగా పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉర్సు నిర్వాహకులు ఎండీ జహంగీర్, ఎండీ ముజీబ్, ఎండీ అల్తాఫ్‌తో పాటు పలువురు గ్రామపెద్దలు, ముస్లింలు పీర్లను దర్శించుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మహమ్మదాబాద్: మండలంలోని కొమిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం పీఆర్‌టీయూ తెలంగాణ క్యాలెండర్‌ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రాథోడ్, జిల్లా కార్యదర్శి విశాల్‌కుమార్ ఆవిష్కరించారు.కార్య క్రమంలో గండీడ్, మహమ్మదాబాద్ మండలాల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, జయ సూర్యనారాయణ, నాయకులు సంజీవరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

క్లాస్‌మేట్ క్లబ్ జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్



జడ్చర్ల టౌన్: క్లాస్‌మేట్ క్లబ్ జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్‌ను నియమించారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం జరిగిన సమావేశంలో క్లబ్ వ్యవస్థాపకుడు వాస రాఘవేందర్ ఆయన నియామకాన్ని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాదంసంజీవ్‌గుప్త, జడ్చర్ల అధ్యక్షుడిగా ఆలంపల్లి ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా కట్ట వెంకటేశ్, కోశాధికారి కృష్ణయాదవ్‌ను నియమించారు. ఈ మేరకు వారికి వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్ నియామకపు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.రవిశంకర్, మేడిశెట్టి రామకృష్ణ, స్థానిక సభ్యులు బాచి, కోదండ రామయ్య, ఆలంపల్లి సురేష్, రామకృష్ణలు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువా, పూలమాలలతో సత్కరించారు.

సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు



మిడ్జిల్: మండలంలోని వాడ్యాల్ గ్రామంలో జరుగుతున్న సర్వేను శనివారం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో అనర్హులకు రేషన్‌కార్డులు వచ్చాయని వారు ఆరోపించారు. గ్రామసభలో తీర్మానం చేసి పైఅధికారులకు నివేదించాక అర్హులకు కార్డులు వస్తాయని తహసీల్దార్ రాజు తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన గ్రామస్తులకు నచ్చజెప్పారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



మిడ్జిల్: మండలంలోని మున్ననూర్ గ్రామానికి చెందిన కొత్త చెన్నయ్య అనే యువకుడు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. 2000–2001 పదో తరగతి విద్యార్థులు శనివారం మృతిచెందిన స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని రూ.36వేల ఆర్థికసాయాన్ని అతని భార్య లక్ష్మమ్మకు అందజేశారు. కార్యక్రమంలో నిరంజన్, రాఘవరెడ్డి, రాములు, కిషోర్, మురారి, శ్రీశైలం పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



హన్వాడ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీ రామారావు వర్ధంతిని పురస్కరించుకొని హన్వాడ, చిన్నదర్పల్లిలో టీడీపీ మండలాధ్యక్షుడు ఖాసీంఅలీ, నాయకులు శనివారం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వృద్ధులు, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్య, వీరన్న, సిరాజుద్దీన్, శేఖర్, పెంటయ్య, నర్సింహ, అబ్బు, ఇలియాస్, రమేష్, ఎన్టీఆర్, నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మాజీ ఎంపీటీసి గడ్డబుచ్చన్న, లక్ష్మణ్‌నాయక్, కృష్ణయ్య యాదవ్, శ్రీశైలం, బాబు, రాములు, చంద్రయ్య, బోయరాజు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

దేవరకద్ర: మండలంలోని వెంకటాయపల్లి, గద్దెగూడెం గ్రామాల్లో శనివారం తహసీల్దార్ కృష్ణయ్య క్షేత్రస్థాయిలో తిరిగి పంటలను పరిశీలించారు. రైతు భరోసాలో సాగు భూములకే పెట్టుబడిసాయం అందిస్తామని ప్రభు త్వం ప్రకటించడంతో అధికారులు ప్రతి గ్రా మంలో ఉన్న సర్వే నంబర్ల వారీగా భూములను పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

దరఖాస్తుల పరిశీలన

నవాబుపేట: మండలంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం శనివారం సైతం కొనసాగింది. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్ ఆయా గ్రామాల్లో పర్యటించి సర్వేను పరిశీలించారు.

భౌతికశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఎ.కేశవర్ధన్‌గౌడ్‌కు 'క్లాసికల్ అండ్ క్వాంటం ఆస్పెక్ట్ ఆఫ్ హరిజన్ ఫిజిక్స్' అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ పట్టా దక్కింది. డా.ప్రియాంక బన్సాల్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన చేయగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని శారాన్‌పూర్‌లో ఉన్న గ్లోకల్ యూనివర్సిటీ నుంచి ఈ పట్టా అందుకున్నారు. శనివారం కళాశాలలో అధ్యాపకుడిని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాళ్లు డా.పద్మఅనురాధ, అమీనా, ముంతాజ్ జహాన్ ఘనంగా సన్మానించి అభినందించారు. అధ్యాపకులు లక్ష్మీనరసింహారావు, ప్రవీణ్‌కుమార్, మద్దిలేటి, వరలక్ష్మి, ప్రదీప్‌కుమార్, హిమనీల, మంజుల పాల్గొన్నారు.

7క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

రాజాపూర్: మండల కేంద్రంలో ఓ ఆటోలో తరలిస్తున్న 7క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు. వివరాలు.. రాజాపూర్‌లో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ ఆటోలో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆటో డ్రైవర్ ఎరుకల పెద్దాంజనేయులును విచారించగా జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో రేషన్‌కార్డుదారుల నుంచి రూ.10కి ఈ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపాడు. షాదనగర్‌లోని కోళ్లఫారాలకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నామన్నాడు. ఈవిషయంపై తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారమిచ్చి బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను సీజ్‌చేసి సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బీజేపీ అనుబంధ కమిటీ నియామకం

మిడ్జిల్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీజేపీ అనుబంధ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డి, యువమోర్చా మండలాధ్యక్షుడిగా ఆంజనేయులు, ఎస్సీమోర్చా మండలాధ్యక్షుడిగా వాడ్యాల ఆంజనేయులు, ఎస్టీ మోర్చ శ్రీనునాయక్, ,బీజేవైఎం కో కన్వీనర్‌గా అశోక్‌యాదవ్‌ను నియమించారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, బీజేపీ మండలాధ్యక్షుడు నరేష్, వెంకటేశ్వర్ రెడ్డి, లాలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

అడ్డాకుల: మండలంలోని కాటవరంతండాకు చెందిన శంకర్ నాయక్ ఉపాధి కోసం వలస వెళ్లిన చోట ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ప్రమాద వివరాలపై ఆరా తీసి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు. కాటవరం గ్రామానికి చెందిన హరిజన దాసమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కొండన్న, శ్రీశైలం, శ్రీనివాసులు, ఖాజాఘోరీ, శత్రునాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

- బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాసులు అన్నారు. శనివారం రామాలయ మండపంలో జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో సగ భాగం ఉన్న బీసీలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అదక్షుడిగా హరిప్రసాద్‌చారీ, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌నాయి, కోశాధికారిగా రమేష్, కోఆర్డినేటర్‌గా బిక్షపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య, జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, సిద్ధారామయ్య, రాములు, పురుషోత్తం, శ్యాంసుందర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రమాదేవిని యథాస్థానంలో కొనసాగించాలి



హన్వాడ: మండలంలోని పెద్దదర్పల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవలే బదిలీ అయిన రమాదేవిని తిరిగి యథాస్థానంలో కొనసాగించాలని ఆ గ్రామస్తులు శనివారం ఎంపీడీఓ యశోదకు వినతిపత్రం సమర్పించారు. సర్వేలో భాగంగా గ్రామానికి వచ్చిన ఎంపీడీఓను వారు కలిశారు. ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వర్తించిన రమాదేవిని మళ్లీ పెద్దదర్పల్లికి కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న, ఎఫ్ఏసీఎస్ వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, వివిధ పార్టీల నాయకులు అర్వండి యాదయ్యగౌడ్, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, గోపాల్, కేశవులు, వెంకటయ్య, శివయ్య, రంగయ్య, మహేందర్, రాజు, యాదయ్యగౌడ్, జనార్ధన్‌గౌడ్, పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు రిజర్వేషన్లు అమలుచేయాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సమాజంలో వెనుకబడిన నాయీబ్రాహ్మణులకు విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని నాయీ మిత్రమండలి రాష్ట్ర కన్వీనర్ అశ్విని చంద్రశేఖర్ అన్నారు. గత ఏడాది జరిగిన డీఎస్సీలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా నియమితులైన వారిని నాయీ మిత్రమండలి ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో గోపాల్, భానుప్రకాష్, చంద్రకాంత్, నాగునాథ్, రాము, రఘు, మురళికృష్ణ, రవి పాల్గొన్నారు.

పట్టణంలో సర్వే పరిశీలన



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని కుర్విహినిశెట్టి కాలనీ (వార్డు నం.28) లో కొనసాగుతున్న కొత్త రేషన్ కార్డుల సర్వేను శనివారం మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి తనిఖీచేశారు. అనంతరం రాజీవ్ సర్కిల్ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ కోసం వేస్తున్న కొత్త కేబుల్ పైపులను పరిశీలించారు.